ఇక వార్ వన్ సైడే..

- ములుగు గడ్డపై గులాబీ జెండా ఎగరడం ఖాయం
- నాగజ్యోతిని భారీ మెజార్టీతో గెలిపించుకుందాం
- ఆర్‌అండ్‌బీ చైర్మన్ మెట్టు శ్రీనివాస్

మంగపేట, అక్టోబర్ 31 : రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో వార్ వన్ సైడేనని, ఎమ్మెల్యేగా బడే నాగజ్యోతిని భారీ మెజార్టీతో గెలిపించుకొని, ములుగు గడ్డపై బీఆర్ఎస్ జెండాను ఎగురవేయాలని రోడ్లు భవనాల కార్పొరేషన్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ అన్నారు. మండలంలోని రాజుపేటలో వైఎన్ఆర్ రైస్ మిల్ వద్ద మంగళవారం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ బీఆర్ఎస్ ఎన్నికల ప్రచార షెడ్యూల్‌ను వివరించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు నిబద్ధత, ప్రణాళికతో పని చేసి నాగజ్యోతిని గెలిపించుకోవాలని సూచించారు. ఆచరణ సాధ్యం కాని ప్రతిపక్ష కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల హామీలను ప్రజలెవరూ నమ్మడం లేదన్నారు. తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశంలోని కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో లేని విషయాన్ని ప్రజలు గుర్తించారన్నారు. తెలంగాణలో ప్రజలు మళ్లీ సీఎం కేసీఆర్‌కే పట్టం గట్టడం, హ్యాట్రిక్ సాధించడం ఖాయమన్నారు. ఆయా పార్టీలకు చెందిన 20 మంది బీఆర్ఎస్‌లో చేరగా వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సమావేశంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కుడుముల లక్ష్మీనారాయణ, క్లస్టర్ ఇన్‌చార్జి వత్సవాయి శ్రీధర్ వర్మ, పీఏసీఎస్ చైర్మన్ తోట రమేశ్, బాడిశ నాగరమేశ్, ఎడ్లపెల్లి నర్సింహారావు, కొమరం రాంమూర్తి, ఆయా గ్రామ కమిటీల అధ్యక్షులు, సీనియర్, యూత్, మహిళా విభాగాల నాయకులు, సోషల్ మీడియా ఇన్‌చార్జిలు పాల్గొన్నారు.

వివిధ పార్టీల నుంచి బీఆర్ఎస్‌లో చేరిన వారితో మెట్టు శ్రీనివాస్, ఇతర నాయకులు

పోలీస్ ఫోర్స్ విడిదికి భవనాల పరిశీలన

ఏటూరునాగారం, అక్టోబర్ 31 : ఎన్నికల సందర్భంగా ఏటూరునాగారంలో పోలీస్ ఫోర్స్ విడిది చేయనున్న నేపథ్యంలో అవసరమైన భవన, వసతి ఏర్పాట్లను అడిషనల్ ఎస్పీ సదానందం మంగళవారం పరిశీలించారు. ఐటీడీఏ ఎదురుగా ఉన్న భవనంతో పాటు మరోచోట ఉన్న భవనాన్ని పరిశీలించిన ఆయన ఏమేరకు వసతి సౌకర్యాలున్నాయి? ఎంత మంది విడిది చేసే అవకాశముంది అనే అంశాలను ఆరాతీశారు. ఆయన వెంట సీఐ రాజు, ఎస్సై కృష్ణప్రసాద్, ఐటీడీఏ ఏపీవో వసంతరావు, డీడీ పోచం, ఎస్‌వో రాజ్‌కుమార్ ఉన్నారు.

భవనాన్ని పరిశీలిస్తున్న అడిషనల్ ఎస్పీ, అధికారులు

ఫ్లాగ్ మార్చ్‌లో పాల్గొన్న ఎస్పీ గౌష్ ఆలం

ధైర్యంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

- ములుగు ఎస్పీ గౌష్ ఆలం
- వెంకటాపురంలో ఫ్లాగ్ మార్చ్

వెంకటాపురం (నూగూరు) అక్టోబర్ 31: ప్రజలు ధైర్యంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ములుగు ఎస్పీ గౌష్ ఆలం సూచించారు. మంగళవారం మండల కేంద్రంలో పోలీస్ శాఖ, సీఆర్పీఎఫ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సరిహద్దు, మారుమూల ప్రాంతాల్లో ప్రజలు ఎలాంటి భయాందోళనలకు లోను కాకుండా నిర్భయంగా ఓటింగ్‌లో పాల్గొనాలని ఎస్పీ సూచించారు. అనంతరం మండల కేంద్రంలోని పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించి సౌకర్యాలను పరిశీలించారు. ఆయన వెంట ఏటూరునాగారం ఏఎస్పీ సంకీర్త్, వెంకటాపురం సీఐ బండారు కుమార్, వెంకటాపురం ఎస్సైలు రేఖ అశోక్, కొప్పుల తిరుపతిరావు తదితరులున్నారు.

చెక్ పోస్టుల వద్ద పట్టుబడిన నగదు అప్పగింత

ములుగు టౌన్, అక్టోబర్ 31 : ఫ్లయింగ్ స్క్వాడ్ తనిఖీల్లో పలు చెక్ పోస్టుల వద్ద పట్టుబడిన నగదును సంబంధిత వ్యక్తులకు మంగళవారం అందజేశారు. ఈ నెల 29న దేవనగర్ చెక్‌పోస్టు వద్ద కుక్కల కిషన్ నుంచి స్వాధీనం చేసుకున్న 1.43 లక్షలు, 30న మహ్మద్‌గౌస్‌పల్లి చెక్‌పోస్టు వద్ద బొల్లె రామకృష్ణకు చెందిన రూ. 30,100, తొక్కల జ్యోతిబాబుకు చెందిన రూ. 14 వేలు, బొల్లె శ్రీనివాస్‌కు చెందిన రూ. 25 వేలు, కొప్పుల నరసింహారావుకు చెందిన రూ. 15 వేలు, మంగళవారం జవహర్‌నగర్ చెక్ పోస్టు వద్ద విశ్వేశ్వర్ రావు నుంచి స్వాధీనం చేసుకున్న నగదును తిరిగి అప్పగించారు. సదరు వ్యక్తులు నగదుకు సంబంధించిన పత్రాలు అందజేయడంతో గ్రీవెన్స్ కమిటీ పరిశీలించిన పిదప అప్పగించినట్లు ఎలక్షన్ ఎక్స్‌పెండిచర్, నోడల్ అధికారి సర్దార్ సింగ్ తెలిపారు.

మహిళా ఆరోగ్య కేంద్రం సందర్శన

మంగపేట, అక్టోబర్ 31 : మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో నిర్వహిస్తున్న మహిళా ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి అప్పయ్య సందర్శించారు. మహిళలకు అందుతున్న వైద్య సేవలపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు 6370 మంది మహిళలను పరీక్షించి 140 మందిని ములుగు జిల్లా ఆస్పత్రికి రెఫర్ చేసినట్లు చెప్పారు. వెంకటాపురం, ఏటూరునాగారం, మంగపేట, ములుగు మండలాల పరిధిలోని మహిళలు ప్రతి మంగళవారం నిర్వహించే ఆరోగ్య మహిళా కేంద్రానికి వచ్చి అవసరమైన పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శిస్తున్న హెల్త్ అసిస్టెంట్ రవితేజను హెచ్చరించారు. ల్యాబ్‌ను పరిశీలించి తగిన సూచనలు చేశారు. మందుల కొరత లేకుండా చూసుకోవాలని వైద్యాధికారిని ఆదేశించారు.

ల్యాబ్‌ను పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో అప్పయ్య

రామప్పలో బెంగళూరు ఎమ్మెల్సీ పూజలు

వెంకటాపూర్, అక్టోబర్ 31 : మండలంలోని రామప్ప దేవాలయాన్ని బెంగళూరు ఎమ్మెల్సీ గోపీనాథ్‌రెడ్డి మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేయగా అర్చకులు హరిశ్శర్మ, ఉమాశంకర్ తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ విశిష్టతను టూరిజం గైడ్ ద్వారా తెలుసుకొని మాట్లాడుతూ రామప్ప శిల్పకళ అద్భుతమని, కర్ణాటకలోని బెలూరు, హాలేబీడును పోలి ఉందని కొనియాడారు. అనంతరం రామప్ప చెరువును సందర్శించారు. ఆయన వెంట భాస్కర్‌రెడ్డి, కారుపోతుల యాదగిరిగౌడ్, భూక్యా జవహర్‌లాల్, కొత్త వీరస్వామి, పత్తి నాగేశ్వర్‌రావు, మందల వెంకటరమణారెడ్డి తదితరులున్నారు.

గుడుంబా తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్

వాజేడు, అక్టోబర్ 31 : ఛత్తీస్‌గఢ్ నుంచి మండలానికి గుడుంబా తీసుకొస్తున్న వ్యక్తిని పేరూరు పోలీసులు మంగళవారం అరెస్ట్ చేశారు. ఎస్సై గొర్ల రమేశ్ తెలిపిన ప్రకారం మండలంలోని కృష్ణాపురం వద్ద జాతీయ రహదారిపై సీఆర్పీఎఫ్ పోలీసులతో కలిసి వాహనాల తనిఖీ చేపట్టారు. ఛత్తీస్‌గఢ్ నుంచి వాజేడు వైపు బైక్‌పై వస్తున్న గుమ్మడిదొడ్డి గ్రామానికి చెందిన గుమ్మడి విశ్వనాథంను తనిఖీ చేయగా అతడి వద్ద 140 లీటర్ల గుండుంబా పట్టుబడింది. బైక్‌ను సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

కొంగాలలో వైద్య శిబిరం

వాజేడు, అక్టోబర్ 31 : మండలంలోని కొంగాల గ్రామంలో మంగళవారం వైద్యాధికారి కొమురం మహేందర్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటా సర్వే చేపట్టి రక్త నమూనాలు సేకరించారు. రోగగులకు పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. కార్యక్రమంలో హెల్త్‌సూపర్ వైజర్లు కోటిరెడ్డి, వెంకటరమణ, హెల్త్ అసిస్టెంట్ శేఖర్, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

పార్టీలోకి ఆహ్వానిస్తున్న పోచంపల్లి, సతీశ్‌రెడ్డి తదితరులు

బీఆర్ఎస్‌లోకి కాంగ్రెస్ మాజీ సర్పంచ్

ఆహ్వానించిన ఎమ్మెల్సీ పోచంపల్లి

ములుగు రూరల్, అక్టోబర్ 31 : మండలంలోని పొట్లాపూర్‌కు చెందిన మాజీ సర్పంచ్ ఏలూరి వెంకటనారాయణరెడ్డి బీఆర్ఎస్‌లో చేరారు. మంగళవారం ములుగుకు విచ్చేసిన ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలుసుకోగా, ఆయన గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వెంకటనారాయణరెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్‌లో ఉన్న తాను కొద్ది రోజుల క్రితం స్థానిక ఎమ్మెల్యే సీతక్కను కలవడానికి వెళ్లిన క్రమంలో బలవంతంగా తనను పార్టీలో చేర్చుకున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ తనకు నచ్చలేదని, ఈ క్రమంలోనే పోచంపల్లి సమక్షంలో తిరిగి బీఆర్ఎస్‌లో చేరినట్లు వివరించారు. వారి వెంట రాష్ట్ర రెడ్కో చైర్మన్, మండల ఎన్నికల ఇన్‌చార్జి ఏరువ సతీశ్‌రెడ్డి, ఎంపీటీసీ నూనావత్ మహేశ్‌నాయక్, గండ్రకోట సుధీర్‌యాదవ్ తదితరులున్నారు.

పార్టీలో చేరిన వారితో బీఆర్ఎస్ నాయకులు

గుర్రంపేట నుంచి 200 మంది..

వెంకటాపూర్, అక్టోబర్ 31 : మండలంలోని గుర్రంపేటలో గ్రామ కమిటీ అధ్యక్షుడు ముక్కెర శ్రీనివాస్ ఆధ్వర్యంలో 200 మంది కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి సీనియర్ నాయకుడు గై అశోక్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నాయకత్వంలో ప్రజాసంక్షేమ పాలన అందిస్తున్న బీఆర్ఎస్‌లోకి వలసలు కొనసాగుతున్నాయన్నారు. అందరూ కలిసికట్టుగా పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టోను ప్రతి గడపకూ తీసుకెళ్లి నాగజ్యోతిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సూచించారు. పార్టీలో చేరిన వారిలో బానోత్ శివ, సమ్మయ్య, కొర్ర లాలయ్య, రాజు, హథీరాం, రాజన్న, రాజారాం, రామునాయక్, అరవింద్‌నాయక్, అంగోత్ అఖిల్, బానోత్ చంటి, బుంటి, అజ్మీరా ప్రమోద్, ప్రవీణ్, కొర్ర రాజుకుమార్, సాయి నవీన్, రాజేందర్, బాలు, అంగోత్ అనిల్, బానోత్ జీవన్, దూడపాక హరీశ్, మిట్టపల్లి జోసెఫ్, సామర్ల రఘుపతి తదితరులున్నారు. కార్యక్రమంలో చంటి భద్రయ్య, ఆకిరెడ్డి వెంకట రామ్మోహన్‌రావు, తడుక రవీందర్, మార్క చేరాలు, జాటోత్ గణేశ్ నాయక్, నాయకులు, 100 ఓట్ల ఇన్‌చార్జిలు, బూత్ ఏజెంట్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కాగా, మండలంలోని రాజేశ్వర్‌రావుపల్లికి చెందిన కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు కొప్పుల శ్రీనివాస్‌రెడ్డి ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గై అశోక్, హర్జీనాయక్, డీసీసీబీ డైరెక్టర్ గోపాల్‌రావు, నర్సాపూర్ ఉప సర్పంచ్ సాదు రాజు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీలో పాల్గొన్న అటవీశాఖ ఉద్యోగులు

అటవీశాఖ ఆధ్వర్యంలో ఏక్తా దివస్

ఏటూరునాగారం, అక్టోబర్ 31 : మండల కేంద్రంలో అటవీశాఖ ఆధ్వర్యంలో మంగళవారం సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని రాష్ట్రీయ్ ఏక్తా దివస్ (జాతీయ సమైక్యతా దినోత్సవం)ను నిర్వహించారు. ఈ సందర్భంగా అటవీశాఖ కార్యాలయం నుంచి బస్టాండు వరకు ఉద్యోగులు బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఏటూరునాగారం నార్త్, సౌత్ రేంజ్ అధికారులు బాలరాజు, నరేందర్, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్లు, సెక్షన్ ఆఫీసర్లు, బీట్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.